# ట్రాఫిక్ పోలీసులకు కిట్ల పంపిణీ..

## - ఉత్తమ పనితీరు కనబర్చిన సిబ్బందికి రివార్డులు

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్లో ఈరోజు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ విసి సజ్జనార్ ట్రాఫిక్ పోలీసులకు ట్రాఫిక్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ పోలీసులు బయట ఎండనక వాననక విధులు నిర్వర్తిస్తారు కావున ఆరోగ్యంపై దృష్టి పెట్టాలన్నారు. వర్క్ ను, ఆరోగ్యాన్ని బ్యాలెన్స్ చేసుకోవాలన్నారు. వీధి నిర్వహణలో ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. సిబ్బంది క్రమశిక్షణతో పనిచేయాలన్నారు. పోలీస్ వ్యవస్థలో ఒక మంచి పని చేయడానికి హోదాతో సంబంధం లేదన్నారు. అనంతరం ఆయన వారికి ట్రాఫిక్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కిట్లలో ఒక జత బూట్లు, వాటర్ బాటిల్, చలువ కళ్లద్దాలు, మాస్కులు ఉన్నాయి. అలాగే ఎండ నుంచి రక్షణ కోసం వారికి గ్లూకోస్ పౌడర్, రోజు మజ్జిగను పంపిణీ చేసేలా ఏర్పాటు చేశారు.

## రివార్డులు..

ట్రాఫిక్ విభాగంలో ఉత్తమ పనితీరు కనబర్చిన వారికి సైబరాబాద్ సిపి సజ్జనార్ రివార్డులను అందజేశారు. కూకట్ పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో పని చేస్తున్న హోమ్ గార్డులు జహంగీర్ పటేల్ , బి. గోపాల్ కు రివార్డులను అందజేశారు. అలాగే నలుగురు మహిళా కానిస్టేబుళ్లకు రివార్డులు అందజేశారు. రివార్డు అందుకున్న వారిలో మాదాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కి చెందిన శకుంతల, శ్రీవాణి, వెంకటమ్మ, అశ్వని ఉన్నారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ సిపి వీసీ సజ్జనార్, నూతనంగా చార్జ్ తీసుకున్న డిసిపి ట్రాఫిక్ విజయ్ కుమార్, ఏడిసిపి ట్రాఫిక్ ప్రవీణ్ కుమార్, ఆర్జిఐఏ ఏసిపి ప్రసాద్ ఇతర ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**PRO**

**Cyberabad**


CYBERABAD POLICE COMMISSIONERATE
CYBERABAD
POLICE
YOUR SAFETY, OUR CONCERN




WINDSOR

